



**నిరుపేదలందరికీ ఇంటి నివేశన స్థలాలు ఇప్పించాలి**

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

శనివారం | 05 ఏప్రిల్, 2025 | పేజీలు : 06

# రాష్ట్ర వ్యాప్తంగా సన్నబియ్యం సంబురాలు

**ప్రజాపక్షం/ సూర్యాపేట ప్రతినిధి:** మార్చి 30 ఉగాది పర్వదినం రోజున హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలో ప్రారంభించిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమ ముతో రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు సంబరాలు చేసుకుంటున్నా రని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. సన్నబియ్యం పంపిణీ ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో సహా ప్రజాప్రతినిధులను తమ తమ ఇండ్లలో వండిన సన్న బియ్యం అన్నాన్ని తినడానికి ప్రజలు ఆహ్వానిస్తున్నారని ఆయన చెప్పారు. దీనిలో భాగంగా శ్రీరామ నవమి రోజున భద్రాచలంలో శ్రీసీతారాముల కల్యాణం అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సన్న బియ్యం లబ్దిదారుడి ఇంట్లో భోజనం చేస్తారని ఆయన తెలిపారు. శుక్రవారం సాయంత్రం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 2వ వార్డులో నివాసం ఉంటున్న సన్న బియ్యం లబ్ధిదారుడు పాలడుగు బుజ్జమ్మ వెంకటయ్య దంపతుల ఇంట్లో నాణ్యమైన సన్న బియ్యంతో వండిన భోజనాన్ని ఉత్తంకుమార్ రెడ్డి భుజిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాప్రతిని ధులు అందరూ సన్న బియ్యం లబ్దిదారుల ఇండ్లలో భోజనం చేస్తారని ఆయన తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా రూ.3 కోట్ల 10 లక్షల మందికి సన్న బియ్యాన్ని ఉచితంగా పంపిణీ చేస్తామన్నారు ప్రతి లబ్దిదారుడికి ఉచితంగా 6 కేజీల నాణ్యమైన సన్నబియ్యం అందించనున్నట్లు ఆయన తెలిపారు. ఆహార భద్రతకు రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందనడానికి ఇంతకు మించిన సంక్షేమ పథకం మరోటి ఉండ చెప్పారు. రాష్ట్ర జనాభాలో 84 శాతానికి సన్న బియ్యం పంపిణీ ఉంటుందన్నారు.నిరుపేదలందరికీ నాణ్యమైన సన్న బియ్యాన్ని అందించాలి అన్నదే ప్రభుత్వ సంకల్పమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ తో పాటు పౌరసరఫరాల శాఖ అధికారులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

**సూర్యాపేటలో సన్నబియ్యం లబ్ధిదారుడి ఇంట్లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి భోజనం**



## మొదట కిడ్నాప్....
## ఆపై హత్య



**ప్రజాపక్షం/నందికొండ:** విజయపురి నార్త్ పోలీస్ స్టేషన్ పరిధిలో గురు వారం ఒక కిడ్నాప్ కేసు నమోదు అవగా అది రెండు రోజుల తర్వాత హత్యకు దారి తీసింది వివరాల్లోకి వెళితే. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని మాచర్ల మండలం, పశ్యామల గ్రామానికి చెందిన హరి చంద్ర అదే గ్రామంలో గతంలో జరిగిన తీవ్ర గొడవల కార ణంగా అక్కడ మకాము మార్చి కనగల్లులో ఉంటున్నాడు. హరిచంద్ర పెన్షన్ కోసం హిల్ కాలని కి రావడంతో ముందస్తు సమాచారం తెలుసుకున్న ప్రత్యర్థులు తన భర్తను కిడ్నాప్ చేసినట్టు హరిచంద్ర భార్య నిర్మల ఇచ్చిన ఫిర్యాదు మేరకు అదేరోజు విజయపురి నార్త్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు అయింది.ఆ తర్వాత మాచర్ల నియోజకవర్గ పరిధిలో హరిచంద్ర హత్యకు గురైనట్లు శుక్రవారం ఆయన మృతదేహం పొలంలో పడి ఉండటంతో స్థానికులు పోలీసు లకు సమాచారం అందజేశారు. కిడ్నాప్ కు గురైన వ్యక్తి. రెండు రోజుల తర్వాత శవమై కనిపించడం తో పోలీసులు తమకు అందిన ఫిర్యాదు మేరకు విచారణ ప్రారంభిం చారు. పాత కక్షలే హత్యకు గల ప్రధాన కారణమయి ఉండొచ్చని అతని సన్నిహితులు తెలిపారు.



**యాదవులు సామాజికంగా, ఆర్థికంగా,రాజకీయంగా ఎదగాలి**

## యాదవ సంఘం భవనాన్ని ప్రారంభించిన ఎంఎల్‌సి సత్యం

**ప్రజాపక్షం/దేవరకొండ:** నల్లగొండ జిల్లా దేవర కొండ పట్టణంలో శుక్రవారం నూతనంగా నిర్మిం చిన అఖిల భారత యాదవ సంఘం భవనం ప్రారంభోత్సవం, యాదవ సంఘం నూతన కార్య వర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమంలో భాగంగా తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి,దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్,ఎంఎల్‌సి నెల్లికంటి సత్యం,సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహా రెడ్డి,యాదవ సంఘం నాయకులతో కలిసి అఖిల భారత యాదవ సంఘం భవనాన్ని ప్రారంభిం చారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో నెల్లికంటి సత్యం మాట్లాడుతూ యాదవులు సామా జికంగా, ఆర్థికంగా,రాజకీయంగా ఎదగాలని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ ఫలాలు పొంది యాద వులు సబ్బండ వర్గాలతోపాటు అన్ని రంగాల్లో ముందుండాలని కోరారు.అనంతరం నూతనంగా ఎంఎల్ సీ గా ఎన్నికై దేవరకొండ కు మొదటి సారి హాజరైన సత్యం ను యాదవ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ఎమ్మెల్యే బాలు నాయక్ యాదవ సంఘం ప్రతినిధులతో కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## కుంభం రాములు సేవలు చిరస్మరణీయం

**ప్రజాపక్షం/డిండి:** డిండి మండలం కందుకూరు గ్రామ సిపిఐ సీనియర్ సభ్యులు అమరజీవి కామ్రేడ్ కుంభం రాములు సిపిఐ పార్టీకి చేసిన సేవలు చిర స్మరణీయమని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహా రెడ్డి అన్నారు. శుక్రవారం కందుకూరు గ్రామంలో అమరజీవి కామ్రేడ్ కుంభం రాములు ప్రథమ వర్ధంతి సందర్భంగా నిర్మించిన స్మారక స్థూపాన్ని ఆవిష్కరించారు. అనం తరం రాములు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిం చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బొడ్డుపల్లి వెంకటరమణ, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ఎండి.మైనోద్దీన్, గీతా పనివారల సంఘం రాష్ట్ర నాయకులు కొండ కోటయ్య,సిపిఐ డిండి మండల కార్యదర్శి శ్రీరామదాసు కనకాచారి,సహాయ కార్య దర్శి బొల్లె శైలేష్,కార్యవర్గ సభ్యుడు బొడ్డుపల్లి రవీంద్ర శర్మ, ఏఐఎ స్‌ఎఫ్ జిల్లా అధ్యక్షులు వలమల్ల ఆంజనేయులు,సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి ఇడమోని శ్రీను,ఎండి.జమీల్,పార్టీ సభ్యులు, వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





## కవి సమ్మేళనం సద్వినియోగం చేసుకోవాలి

**ప్రజాపక్షం/అనంతగిరి:** నల్లగొండ జిల్లా పరిధిలోని చెర్వుగట్టు వేదికగా ఈనెల 6న శ్రీశ్రీ సోమనాదేశ్వర విజ్ఞాన పీటం ట్రస్టు ఆధ్వర్యంలో సిలువేరు సాహితి కళాపీఠం వారిచే నిర్వహించే కవి సమ్మేళనాన్ని సద్విని యోగం చేసుకోవాలని సమన్వయ కర్త అనంతగిరి మండల వాసి ఎస్. లింగమూర్తి తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కవి సమ్మేళన ఆలయ ప్రధాన అర్చకులు రామలింగేశ్వర శర్మ సౌజ న్యంతో నిర్వహించే కవి సమ్మేళనంకు ముఖ్య అతిధు లుగా తండు కృష్ణ కౌండిన్య, రఘువీర్‌ప్రతాప్‌తో పాటు ఉభయ రాష్ట్రాల నుండి సుమారు 70 మంది కవులు హాజరవుతున్నట్లు అన్నారు. అనంతగిరి మండ లంలోని సాహిత్య అభిమానులు, కవులు పాల్గొని విజ యవంతం చేయాలని కోరారు.

## ఎస్‌ఎల్‌కె టాలెంట్ స్కూల్‌లో వార్షికోత్సవ వేడుకలు



**ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్:** సూర్యాపేట పట్టణం లోని భగత్‌సింగ్ నగర్‌లో ఎస్‌ఎల్‌కె టాలెంట్ స్కూల్‌లో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ లగిశె ట్టిత్యాగరాజు, ప్రిన్సిపాల్ శ్రీలక్ష్మి మాట్లాడుతూ విద్యా ర్థులు ప్రత్యేక శ్రద్దతో చదివి ఉన్నత శిఖరాలను అదిరో హించాలని కోరారు. ఈ వేడుకల్లో చిన్నారులు వేషాదా రణలు, నృత్యాలు పలువురిని ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలో ఆర్‌కెఎల్‌కె కళాశాల చైర్మన్ అంగిరే కుల నాగార్జున, ఎస్‌ఎల్‌కె టాలెంట్ స్కూల్ చైర్మన్ సుంకరి నగేష్, మాజీ వార్డు కౌన్సిలర్ సుంకరి రమేష్ అరుణ, శ్రీనివాసనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఎంఏ.సలీం అన్నారు. శుక్రవారం పట్టణం లోని 23, 24. 39వ వార్డులో వార్డు ఇన్‌చార్జిలతో కలిసి సన్న బియ్యం పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సన్న బియ్యం పంపిణి పథకం చారిత్రాత్మకమన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేస్తూ ప్రజల మన్ననలను పొందుతుందన్నారు. కార్యక్ర మంలో వార్డు ఇన్‌చార్జిలు మహమ్మద్ ఆరిఫ్, అమృత రెడ్డి, చాంద్‌సుల్తానా తదితరులు పాల్గొన్నారు.



## ఛత్తీస్‌ఘఢ్‌లో ఆపరేషన్ కగార్ నిలిపివేయాలి



**ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్:** ఛత్తీష్‌ఘడ్‌లో ఆపరే షన్ కగార్ వెంటనే నిలిపివేయాలని, ఆదివాసి జాతి హననాన్ని ఆపాలని ఎఐకెఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు వి.కోటేశ్వరరావు అన్నారు. శుక్రవారం సిపిఐ ఎంఎల్ న్యూడెమొక్రసి ఆధ్వర్యంలో జిల్లా కేంద్రం లోని చంద్రా పుల్లారెడ్డి విజ్ఞాన కేంద్రంలో రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆపరేషన్ కగార్ పేరిట ఆదివాసి జాతి హననానికి బిజేపికి చెందిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎడతెగని విధంగా హత్యకాండకు తెగబడుతున్నాయని అన్నారు. ఛత్తీష్‌ఘడ్‌లో వందలాది మంది ఎన్‌కౌం టర్ పేరిట హత్యగావిస్తున్నారని విమర్శించారు. ఈ హత్యకాండకు ప్రత్యేకించి ఆదివాసి జాతిని స్వదేశీ, విదేశీ కార్పోరేట్ కంపెనీల ప్రయోజనాల కోసం హతమారుస్తున్నారని అన్నారు. ఈనెల 8న హైద్రా బాద్‌లోని ఇందిరపార్కు వద్ద జరిగే ధర్నాలో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. మండారి డేవిడ్‌కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో డాక్టర్ రంగారెడ్డి, టిజెఎస్ రాష్ట్ర కార్యదర్శి ధర్మార్జున్, బూర వెంకటేశ్వర్లు, ఎస్‌కె కరీం, నల్లెడ మాదవరెడ్డి, చామకూరి నర్సయ్య, బుద్ద సత్యనారాయణ, గంటా నాగయ్య, ఆవుల నాగ రాజు, పోటు లక్ష్మయ్య, బొడ్డు శంకర్, కనుకుంట్ల సైదులు, పెద్దింటి రంగారెడ్డి పాల్గొన్నారు.

## వేతనాలు చెల్లించాలని ఎంపిడిఒకు సమ్మె నోటీస్



**ప్రజాపక్షం/మునగాల:** పంచాయతీ సిబ్బంది వేత నాలు చెల్లించాలని, వేతనాలకు బడ్జెట్‌కు కేటాయిం చాలని, గ్రీన్ చానల్ ద్వారా కార్మికులకు వేతనాలు చెల్లించాలని సిఐటియు జిల్లా కమిటి సభ్యులు బచ్చ లకూర స్వరాజ్యం అన్నారు. శుక్రవారం తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో రమేష్ దీన్‌దయాల్‌కు సమ్మె నోటిస్ అందజేశారు. ఈ సందర్భంగా స్వరాజ్యం మాట్లాడుతూ గ్రామ పంచాయతీ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కమిటి పిలుపు మేరకు రాష్ట్ర ప్రభుత్వం కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 19 తర్వాత ఎప్పుడైన సమ్మెకు దిగుతా మని అన్నారు. కార్మికులకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉద్యోగుల వలె గ్రీన్ చానల్ ద్వారా 2025 జనవరి నుండి ప్రభుత్వమే కార్మికులకు వేత నాలు చెల్లిస్తారని ప్రకటించి, నేటికి అమలు చేయక పోవడం శోచనీయమన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్మికులు వాసిమేకల వెంకటే శ్వర్లు, ఎల్. నాగార్జున, మామిడి వెంకటేశ్వర్లు, ధారా రవికుమార్, శంకర్, సైది, జాన్ పాల్గొన్నారు.

## అటవీ, ఖనిజ సంపదలను అంబానీ, ఆదానీలకు దోచిపెట్టడమే ఆపరేషన్ కగార్ లక్ష్యం




**ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్:** అటవి, ఖనీజ సంప దలను అంబాని, ఆదానిలకు దోచిపెట్టడమే ఆపరే షన్ కగార్ లక్ష్యమని, ఆపరేషన్ కగార్‌ను తక్షణమే నిలిపివేసి, మావోయిస్టులతో శాంతిచర్చలు జరపా లని సిపిఐఎంఎల్ మాస్‌లైన్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ వద్ద ఆపరేషన్ కగార్‌కు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 2026 మార్చి వరకు భారతదే శాన్ని నక్సల్ రహిత దేశంగా నిర్మిస్తామని హోంమంత్రి అమీత్‌షా ప్రకటించడాన్ని తీవ్రంగా ఖండించారు. ఏ మనిషిని కూడా చంపే అధికారం ప్రభుత్వాలకు లేదన్నారు. నక్సల్స్ సాకుతో ఆడవి బిడ్డలపై సామూహిక దమనకాండలు, అత్యాచా రాలు నిర్వహిస్తున్నారని డజన్ల కొద్ది అడవి బిడ్డలను పట్టుకొచ్చి పిట్టల్లా కాల్చినట్లు కాల్చి చంపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటి సభ్యులు కారింగుల వెంకన్న, కొత్తపల్లి రేణుక, ఎర్ర అఖిల్‌కుమార్, పేర్ల నాగయ్య, ఎస్‌కె సయ్యద్, మారసాని చంద్రకళ, సంతోషిమాత, జయమ్మ, వల్దాస్ జానయ్య తదితరులు పాల్గొన్నారు.

## 21న సికింద్రాబాద్‌లో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ప్లీనరీ



**ప్రజాపక్షం/వలిగొండ :** ఈనెల 21న సికింద్రాబాద్‌లో జరిగే తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ప్లీనరీని విజయవంతం చేయాలని కోరుతూ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు చీమ శ్రీని వాస్ చేపట్టిన చైతన్య యాత్ర శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లాకి చేరింది. ఈ చైతన్య యాత్రకు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జోగు అంజన్న, ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షుడు శీలం స్వామి ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా తెలం గాణ ఉద్యమకారులు తరలివెల్లి చీమ శ్రీనివాస్‌కు ఘన స్వాగతం పలికారు. బీబీనగర్‌లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి యాదాద్రి భువనగిరి జిల్లా యాత్ర చేపట్టి అనంతరం భువనగిరి పట్టణ కేంద్రంలోని తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు జిట్టా బాలకృష్ణారెడ్డి, అమరవీరుల స్తూపాలకు పూల మాలలు వేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం మైనార్టీ సెల్ రాష్ట్ర కన్వీనర్ ఎస్.కె చాంద్ పాషా, యాదాద్రి భువనగిరి జిల్లా గౌరవ అధ్యక్షుడు కళ్లెం లక్ష్మారెడ్డి, తొలి మలి ఉద్యమకారుడు బట్టు రామచంద్రయ్య, ఉద్యమకాలపురం జిల్లా అధ్య క్షుడు గంధ మల్ల బాలయ్య, మహిళా విభాగం అధ్య క్షురాలు గంధ మల్లమ్మ, వలిగొండ మండల అధ్య క్షుడు మారగోని శ్రీనివాస్ గౌడ్, మన పేట మండల అధ్యక్షుడు నోముల శంకర్, జిల్లా సాంస్కృతిక విభాగం కార్యదర్శి వెంకటేశం గౌడ్ పాల్గొన్నారు.



## సెయింట్‌జాన్స్ విద్యార్థుల ప్రతిభ

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ఇటీవల సుచిర్‌ఇండియన్ ఫౌండేషన్ నిర్వహించిన రాష్ట్ర స్థాయి ఒలంపియాడ్ పరీక్షలో పట్టణంలోని సెయింట్‌జాన్స్ విద్యార్థులు ప్రతిభ చాటినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ అలుగుబెల్లి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం పాఠశాలలో ఆయన మాట్లాడుతూ కె.దీపక్ రాష్ట్ర స్థాయిలో 3వ ర్యాంకు, జిల్లా స్థాయిలో మొదటి ర్యాంకు, కీర్తన రాష్ట్ర స్థాయిలో 4వ ర్యాంకు, జిల్లా స్థాయిలో 2వ ర్యాంకు, ప్రసన్న రాష్ట్ర స్థాయిలో 5వ ర్యాంకు, జిల్లా స్థాయిలో 3వ ర్యాంకులు సాధించారన్నారు. తమ పాఠశా లలో విద్యార్థులు విద్యతోపాటు అన్ని రంగాల్లో రాణించేలా కృషి చేస్తున్నామన్నారు. ప్రతిభ చాటిన విద్యార్థులను ఆయన అభినందిం చారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పైపులైన్ ఏర్పాటు అభినందనీయం



**ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్:** వేసవికాలంలో మంచినీటి సమస్య లను పరిష్కరించడానికి సువెన్ ఫార్మసి కంపెనీ వారు కొత్త పైపులు వేయడం అభినందనీయమని సూర్యాపేట మున్సిపల్ డిఈ సత్యా రావు అన్నారు. సువెన్ ఫార్మ సహకారంతో 5వ వార్డు వస్త్రాంతండా నందు ఏర్పాటు చేసిన మిషన్ భగీరథ నూతన పైపులైన్‌ను ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తండావాసులు నీటిని వృధా చేయకుండా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సువెన్ ఫార్మ అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ రమేష్‌బాబు మాట్లా డుతూ మంచినీరు, విద్య, ఆరోగ్యం, అభివృద్ధిలో తమ సహాయ సహకారాలు ఎళ్లవేళలా అందిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారి ప్రసాద్, హెచ్‌ఆర్ వెంకటరమణ, సైదులు, జీవన్, బాణోతు కృష్ణ, తండా పెద్దలు సైదానాయక్, చక్రునాయక్, శివరాం, సేవ్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల్లో సత్తా చాటాలి




**ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్:** దేశంలో బిజేపి ప్రభుత్వం మోది హయంలో భారత్‌ను ప్రపంచంలో అభివృద్ధికి ఐకానిక్ తీర్చిదిద్దా రని మాజీ ఎమ్మెల్యే, బిజేపి రాష్ట్ర నాయకులు శానంపూడి సైదిరెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో దిశ నిర్దేశ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పార్లమెంట్‌లో వక్ఫ్‌బోర్డు బిల్లుకు ఆమోదం తెలపడంతో గతంలో ట్రిపుల్ తలాక్ వంటి ముస్లీం మైనార్టీ సమాజానికి కీడు చేసే చట్టాలను రద్దుపర్చడం వల్ల నిజ మైన ముస్లీం మైనార్టీ సామాజిక వర్గానికి ఎంతో మేలు జరుగుతుం దన్నారు. ఈ కార్యక్రమంలో యండ్ల వరంగల్ మాజీ అధ్యక్షులు అశోక్‌రెడ్డి, జిల్లా అధ్యక్షురాలు చల్లా శ్రీలతారెడ్డి, నూనె సులోచన, నారాయణ, బాల వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు, అంజియాదవ్ తది తరులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో ఒకరికి ఒకరోజు జైలుశిక్ష, రూ. 1500 జరిమాన

**ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్:** సూర్యాపేట పట్టణంలోని వివిధ ప్రాంతాలలో గురువారం సూర్యాపేట ట్రాఫిక్ పోలీసుల ఆధ్వ ర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్‌లు నిర్వహించగా ఏడుగురు వ్యక్తులు పట్టుబడగా వారిని శుక్రవారం సూర్యాపేట ద్వితీయ శ్రేణి న్యాయ మూర్తి బివి రమణ ఎదుట హాజరుపర్చగా ఒకరికి ఒకరోజు జైలు శిక్ష, 1500 రూపాయల జరిమాన, మిగతా వారికి జరిమాన విధిం చినట్లు ట్రాఫిక్ ఎస్‌ఐ సాయిరాం తెలిపారు. వాహనదారులు మద్యంసేవించి వాహనాలు నడపవద్దని సూచించారు.



## కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**ప్రజాపక్షం/ హాలియా:** రైతులకు గిట్టుబాటు ధర కల్పించే ఉద్దేశంతో ఏర్పాటు చేస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని డి ఆర్ డి ఏ పీడీ.శేఖర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని శ్రీనాధపురం, రామడుగు, పులిమామిడి గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి పిడి శేఖర్ రెడ్డి మాట్లాడుతూ రబీలో రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకే రాష్ట్ర ప్రభుత్వం ఈ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏవో సరిత, ఏపిఎం కళావతి, సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రంలో శ్రీమంతాలు అన్నప్రాసన



**ప్రజాపక్షం/వేములపల్లి:** మండలంలోని రావుల పెంట, సల్కునూరు, వేములపల్లి అంగన్వాడి కేంద్రంలో శ్రీమంతాలు ,అన్నప్రాసన కార్యక్రమాలునిర్వహించారు, ఈ కార్యక్రమంలో సి డి పి ఓ చంద్రకళ మాట్లాడుతూ గర్భిణీలు తీసుకోవలసిన ఆహారం గురించి వివరించారు, ఆహారంలో ఆకుకూరలు,పండ్లు, ఉండేలా చూసుకోవాలని వివరించారు ,అన్నప్రాసన చేసినప్పటి నుండీ బిడ్డకు అదనపు ఆహారం ఇస్తూ రెండు సంవత్సరాలు వరకు తల్లిపాలు కొనసాగించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ రజని , అంగన్వాడీ టీచర్ శారద, జయశీల, జ్యోతి, ఆయాలు తల్లులు పాల్గొన్నారు.

## చెక్కుల పంపిణీ

**ప్రజాపక్షం/ నిడమనూరు:** వివిధ వ్యాధులతో బాధపడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం తన కార్యాలయంలో శుక్రవారం ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతున్న పేద కుటుంబాల వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి వరం లాంటిది అని దానిని పేదలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి గ్రామానికి చెందిన లేదని వెంకయ్యకు 40,000, సన్ రారా జానమ్మకు 28000, బొబ్బ బిక్షం రెడ్డికి 21000, మసి ముక్కు సంధ్య కు 24 వేల రూపాయల చెక్కులను అందజేశారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ముంగి శివ మారయ్య, కొండా శ్రీనివాసరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## నరసింహస్వామి దేవస్థానం ధ్వజస్థంబ పునఃప్రతిష్ట



**ప్రజాపక్షం/వలిగొండ :** శ్రీ మత్స్యగిరి లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం వెంకటాపురం గ్రామం, వలిగొండ మండలం, యాదాద్రి భువనగిరి జిల్లా దేవస్థానం ఉప ఆలయమైన శ్రీరామాలయం వద్ద ధ్వజ స్థంభ పునః ప్రతిష్ఠ కార్యక్రమాలలో భాగంగా 3వ రోజు కార్యక్రమాలు విష్వక్సేన ఆరాధనా, పున్యాహ వాచణం, మూలమంత్రం హోమాలు, ద్వారబలి, యంత్ర, ధ్వజస్థంభ ప్రతిష్ఠ ఘనంగా నిర్వహించారు. ధ్వజస్థంభం ఇత్తడి తొడుగు దాతలు డి.సత్యప్రకాష్, శివాలయం వద్ద ధ్వజ స్థంభంనకు ఇత్తడి తొడుగు దాతలు శేఖర్ రెడ్డి, లేట్ జిల్లల్ల పుల్లమ్మ, మోగుల్లపల్లి సోమయ్య, తెల్లదేవరపల్లి వెంకటకిషణ్ రావు, నర్సింహ్మాచారి, గరుడాలయం వద్ద ఆర్చ్ ఏర్పాటు దాత పిట్ట జగన్మోహన్ రెడ్డి, దేవస్థానంలో భక్తుల సౌకర్యార్థం కొబ్బరి మాట్స్ (175 మీటర్స్) ప్రవీణ్ రెడ్డి అందజేయడం జరిగిందని దేవస్థాన ధర్మకర్తల మండలి చైర్మన్ కొమ్మారెడ్డి నరేష్ కుమార్ రెడ్డి, కార్య నిర్వహణాధికారి సల్వాది మోహన్ బాబు తెలిపారు. ఆదివారం ఉ.10.00గం.లకు శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించబడునని ఒక ప్రకటనలో తెలుపుతూ భక్తులందరూ శ్రీ స్వామి వారి కళ్యాణమునకు విచ్చేసి శ్రీస్వామివారి కృపపొందగలరని కోరారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు కొడితాల కరుణాకర్, అర్రూర్ వెంకటేష్, రేఖల ప్రభాకర్, బండి రవికుమార్, ఈతాప రాములు, శ్రీమతి జక్కల కేతమ్మ, ప్రతాపురం శ్రీనివాసచార్యులు, ఎక్స్ అఫీషియో మెంబర్ పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్య




**ప్రజాపక్షం/కోదాడ:** గ్రామీణప్రాంత విద్యార్థులకు ఉన్నత ప్రమణాలతో కూడుకున్న విద్యను అందించడమే కోదాడ కిట్స్ మహిళ ఇంజనీరింగ్ కళాశాల లక్ష్యమని కళాశాల చైర్మన్ నీలా సత్యనారాయణ అన్నారు. శుక్రవారం కళాశాలలో బిటెక్ ప్రథమ సంవత్సరం విద్యార్థులు ద్వితీయ సంవత్సర విద్యార్థులకు స్వాగతోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి ఉద్యోగం ఉపాధి కల్పించే విధంగా విద్యను అందించడమే కళాశాల ధ్యేయమన్నారు. కిట్స్ మహిళ ఇంజనీరింగ్ కళాశాల ఉమ్మడి నల్లగొండ జిల్లాలోనే మొట్టమొదటి మహిళ ఇంజనీరింగ్ కళాశాల అని, రెండు దశాబ్దాల నుండి వందలాది మంది విద్యార్థులను ఇంజనీరింగ్ విద్యను పూర్తిచేసి నేడు ఉన్నత ఉద్యోగాల్లో ఉన్నారని, వారిని ఆదర్శంగా తీసుకుని ప్రస్తుతం చదువుతున్న విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాలన్నారు. కళాశాల అకాడమిక్ డైరెక్టర్ నాగార్జునరావు మాట్లాడుతూ కళాశాలలోని వసతులను వినియోగించుకుని ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ గాంధీ, హెచ్‌వోడిలు రమేష్, నరేష్‌రెడ్డి, స్రవంతి, జనార్ధన్, శివాజీ, ఎజాజ్ తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్ ఆఫ్ ఆక్స్‌ఫర్డ్‌లో మొదటి వార్షికోత్సవం

**ప్రజాపక్షం/నందికొండ:** నాగార్జునసాగర్ హిల్ కాలనీలోని ఆక్స్ఫర్డ్ పాఠశాలలో శుక్రవారం తమ మొదటి వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.పాఠశాల మొదటి వార్షికోత్సవం సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ నకులరావు, ప్రిన్సిపల్ ఏ శివకుమార్ జ్యోతి ప్రజ్వలతో కార్యక్రమాన్ని ప్రారంభించారు, విద్యార్థులు పాటలు,నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు .అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ ఏ.శివకుమార్ మాట్లాడుతూ విద్యార్థులు చిన్నప్పటి నుంచే విలువలతో కూడిన విద్య తో పాటు, సంస్కృతి సంప్రదాయాలను తెలుసుకోవాలన్నారు. పాఠశాల కరస్పాండెంట్ నకుల్ రావు మాట్లాడుతూ తమ పాఠశాలలో చదివే విద్యార్థులు విద్యతో పాటు అన్ని రంగాల్లో రాణించేలా శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు .అనంతరం సంస్కృతిక కార్యక్రమాలలో, పరీ



క్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు జ్ఞాపికలు, సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఆఫ్ ఆక్స్ఫర్డ్ పాఠశాల డైరెక్టర్స్ బి. ప్రసాద్, జి.సుబ్బారావు, ముబీన్, పాషా, కే.శంకర్ ఉపాధ్యాయులు కే.రాజ్యం, రజియా, బ్యాలా రాణి, సంతోషి, లక్ష్మీ కమల,గిరిజ, స్నేహలత పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు కోడే మృతి



**ప్రజాపక్షం/అడ్డగూడూరు :** మండలంలోని కోటమర్తి గ్రామానికి చెందినటువంటి నిరుపేద రైతు ఆకుల మల్లయ్య తనకు ఉన్నటువంటి రెండు కోడెలను రోజువారిలాగే మేత కొరకు కోటమర్తి పెద్ద చెరువుకు తోలుకొని పోగా ప్రమాదవశాత్తు ఒక కోడె చెరువులో పడి చనిపోవడం జరిగినది. రైతు మల్లయ్య గత సంవత్సరం ఇదే కోడెను రూ.80 వేలకు కొనుగోలు చేసినాడు. రైతు ఆకుల మల్లయ్యకు ఎలాంటి వ్యవసాయ భూమి లేదు. ఈ కోడెలను కాస్కుంటూ వ్యవసాయ కూలీగా జీవనం సాగిస్తున్నాడు. అలాంటి రైతుకు జరిగినటువంటి ప్రమాదంలో కోడెను కోల్పోవడం వల్ల రైతుకు ఎలాంటి జీవనాధారం లేకుండా పోయినది. ప్రభుత్వ అధికారులు ఆర్థికపరమైన సహాయం ఏమైనా ఉన్నట్లయితే రైతుకు అందించవలసిందిగా గ్రామస్తులు కోరుచు న్నారు.

## ఆరు గ్యారంటీలు అమలు చేయాలి



**ప్రజాపక్షం/చండూరు:** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో మేనిఫెస్టోలో చెప్పిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని బిజెపి చండూరు మండల అధ్యక్షుడు ముదిగొండ ఆంజనేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బిజెపి ఆధ్వర్యంలో శుక్రవారం మండల పరిధిలోని బోడంగిపర్తి ,తాస్కానిగూడెం గ్రామాలలో సంక్షేమ పథకాలకు అర్హులైన వారినుండి ధరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు ముదిగొండ ఆంజనేయులు , అసెంబ్లీ జాయింట్ కన్వీనర్ కాసాల జనార్ధన్‌రెడ్డి, యువమోర్చ రాష్ట్ర నాయకులు పిన్నింటి నరేందర్ రెడ్డి, మండల పార్టీ ఉపాధ్యక్షుడు వరికుప్పల గిరి, సీనియర్ నాయకులు బరిగెల లింగస్వామి, ఆవుల వెంకన్న యాదవ్, కటుకూరి రామలింగం , ఆవుల అశోక్ పాల్గొన్నారు.

## కంప్యూటర్లు బహుకరణ



**ప్రజాపక్షం/ హాలియా:** మండలంలోని చింతగూడెం ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పూర్తి చేసుకుని వెళ్తున్న విద్యార్థులు తాము చదివిన పాఠశాలకు కృతజ్ఞతగా రెండు కంప్యూటర్లను పాఠశాలకు బహుకరించారు. శుక్రవారం పాఠశాలలో జరిగిన ఒక కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు తమకు విద్యాబుద్ధులు నేర్పిన పాఠశాలకు తమకు గుర్తుగా ఈ కంప్యూటర్లను వారు పాఠశాల ప్రధానోపాధ్యానికి అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు అబ్బిరెడ్డి వేమారెడ్డి మాట్లాడుతూ తమ ఊరి బడిని అభివృద్ధి పరుచుకోవాలన్న ఆలోచన చిన్న వయసులోనే పిల్లలకు కలగడం అభినందనీయం అన్నారు. సుమారు నలభై వేల విలువ చేసే కంప్యూటర్లను అందించిన విద్యార్థులను అభినందించారు. సీనియర్ ఉపాధ్యాయులు గడ్డం శ్యాంప్రసాద్ మాట్లాడుతూ పాఠశాల ఆస్తుల పట్ల అందరూ బాధ్యతగా వ్యవహరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఎం. డి పాషా, పురం వెంకటయ్య, పేర్ల వెంకటేశ్వర్లు, దూసరి మధు, ఉమాదేవి, ఎండి మోహియుద్దిన్, సుజాత, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## నూతన తహసీల్దార్‌గా బాధ్యతలు



**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం :** ఎన్నికల బదిలీల్లో భాగంగా ఇక్కడ పనిచేసిన మామిడి కృష్ణ కలెక్టరేట్‌కు బదిలీ కాగా కలెక్టరేట్లో పనిచేస్తున్న శ్రీనివాస్ రెడ్డి సంస్థన్ నారాయణపురం తహసిల్దార్‌గా బాధ్యతలు స్వీకరించారు.

# నేడు మోటకొండూరుకు ప్రభుత్వ విప్ రాక

ప్రజాపక్షం/మోటకొండూరు : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య శని వారం మోట కొండూరు మండల కేంద్రంలో చౌక ధరల దుకాణం లో ప్రభుత్వ ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ప్రారంభిస్తారు . అనంతరం జై బాపు జై భీమ్ జై సం విధాన్ కార్యక్రమంలో పాల్గొని , మండల సమస్యలపై మహాలక్ష్మి ఫంక్షన్ హాల్ లో రివ్యూ సమావేశం నిర్వహించనున్నారు. ఈ కార్యక్ర మానికి మండల కేంద్రంలోని జిల్లా నాయకులు మండల నాయకులు వివిధ గ్రామ శాఖల అధ్యక్షులు మండల మహిళా అధ్యక్షులు వివిధ గ్రామ శాఖల మహిళా అధ్యక్షులు యూత్ కాంగ్రెస్ నాయకులు వివిధ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని ఇట్టి కార్యక్రమును విజయవంతం చేయాలని మోటకొండూరు మండల అధ్యక్షులు గంగాపురం మల్లేష్ తెలిపారు.

# సబ్సిడీతో గడ్డి విత్తనాలు

ప్రజాపక్షం/ఉండవెల్లి: రైతు సోదరులకు పశుగ్రాసం కోసం అవసరం ఉన్న రైతులు 75 శాతం సబ్సిడీతో గడ్డి విత్తనాలు అందజేస్తున్నట్లు మండల పశువైద్యాధి కారి శిరీష ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం మండలంలోని మారుమునగాల బొంకూరు ఉండవెల్లి పశువైద్య కేంద్రాల్లో ఉన్నట్లు వారు తెలిపారు. సిహెచ్ 24 వెరైటీ వచ్చిందని మొత్తం కేజీ ధర రూపాయలు 104.41 పైసలు ప్రభుత్వం సబ్సిడీ ధర 78 రూపా యలు 31 పైసా రైతు చెల్లించాల్సిన అమౌంటు 26 రూపాయలు 10 పైజలు ఉన్నట్లు అధికారి వెల్లడిం చారు. అవసరమున్న రైతులు పాస్ పుస్తకంతో కేంద్రాల్లో వచ్చి తీసుకెళ్లాలని కోరారు. పశువులు ఉన్న ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# గ్రూప్-1 అధికారిగా మెరిసిన యువ విద్యార్థిని జువేరియా



ప్రజాపక్షం/ మిర్యాలగూడ: ఇటీవల టీజీపీఎస్సీ ప్రకటించిన గ్రూప్1 ఫలితాల్లో పట్టణంలోని బంగారు గడ్డకు చెందిన మౌజం అలీ, అమీనాబి రెండవ కుమార్తె జువారియా 465.5 మార్కులు సాధించిన మల్టీజోన్2లో 162వ ర్యాంకు, బీసీఈ కోటాలో ఆరవ ర్యాంకు సాధించింది. ఈ సందర్భంగా జువేరియా మాట్లాడుతూ తాను చిన్నప్పటి నుంచి కలెక్టర్ కావా లనే తపన ఉందని లక్ష్యాన్ని నెరవేర్చుకునేందుకు డిగ్రీ అయిపోయిన తరువాత గ్రూప్1 నోటిఫికేషన్ రాగా అప్లయ్ చేసి రోజుకు 1214 గంటలు కష్టపడి చదివి ర్యాంక్ సాధించానని అన్నారు. కలెక్టర్ అయి పేద ప్రజలకు సేవ చేయడమే తన లక్ష్యమన్నారు.

# సన్నబియ్యం పంపిణీ తనిఖీ

ప్రజాపక్షం/ఆత్మకూర్(యం): సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని మండల కేంద్రంతో పాటు, పల్లెర్లలో అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి తనిఖీ చేశారు. ఆర్డీవో క్రిష్ణారెడ్డి, తహసీల్దార్ వి.లావణ్య, గిర్దవర్ మల్లికార్జున్ రావు, డీలర్ శోభ, వెంకన్న పాల్గొన్నారు.



# ఉన్నత శిఖరాలకు ఎదగాలి



ప్రజాపక్షం/ నల్లగొండ టౌన్: ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ భవిష్యత్తులో ఎన్నో జన్మది కార్యక్రమాలు జరుపుకోని ఉన్నత శిఖరాలకు ఎదగాలని జాతీయ మాల మహానాడు నేషనల్ స్టీరింగ్ కమిటీ సభ్యులు గోలి సైదులు ఆకాంక్షించారు. శుక్రవారం దయాకర్ జన్మదిన వేడుకలను పుష్కరించుకొని పట్టణంలోని ఆర్అండ్‌బి అతిథి గృహంలో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్సీ దయాకర్ భవిష్య త్తులో ఎన్నో పదవులు అవరోధించి ఉన్నత శిఖరా లకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షులు మానుపాటి బిక్షం, మాల మహానాడు ఆఫ్ ఇండియా స్టేట్ వైస్ ప్రెసి డెంట్ తెలగ మల్ల రవీందర్, మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంధ యాదగిరి , మాల మహా నాడు జిల్లా నాయకులు చింత వల్ల విజయ్ కుమార్, మాలమహానాడు నాయకులు స్టూడెంట్ మాజీ జిల్లా అధ్యక్షుడు కట్ల వినయ్ కుమార్, నూనె రాంబాబు, చింతపల్లి సైదులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అమరేందర్ జన్మదిన వేడుకలు



ప్రజాపక్షం/భువనగిరి : యాదాద్రి భువనగిరి జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ జడల అమరేందర్ గౌడ్ జన్మదిన వేడుకలను భువనగిరి బిఆర్ఎస్ పార్టీ పట్టణ, మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భువనగిరి మాజీ శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి, యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి పాల్గొని కేక్ కటింగ్ కార్య క్రమం నిర్వహించారు. అనంతరం చలివేంద్రం ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యా దాద్రి భువనగిరి జిల్లా మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు కొలుపుల అమరేందర్, బిఆర్ఎస్ పార్టీ భువనగిరి పట్టణ, మండల అధ్యక్షులు ఏవి కిరణ్ కుమార్, జనగాం పాండు, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు ర్యాకల శ్రీనివాస్, పట్టణ మండల పార్టీ ప్రధాన కార్యదర్శులు రచ్చ శ్రీనివాస్ రెడ్డి, నీల ఓం ప్రకాష్ గౌడ్, మాజీ జెడ్పిటిసి బీరు మల్లయ్య పాల్గొ న్నారు.

# జాతీయ కుటుంబ ప్రయోజన పథకం అమలు చేయాలి



ప్రజాపక్షం/తుర్కపల్లి : ఒంటరి మహిళలకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద రూ.20 వేలు వెంటనే మంజూరు చేయాలని, మండల ఒంటరి మహిళల సమాఖ్య డిమాండ్ చేసింది. మండలంలో అత్యంత సమస్యలో ఉన్న 25 మంది భర్తను కోల్పోయిన మహిళలు స్థానిక తహసిల్దార్ కార్యాలయానికి వెళ్లి తాసిల్దార్ దేశ్య ను కలిసి భర్తను కోల్పోయిన తమకు ఏ ఆధారం లేదని కనీసం ఆసరా పెన్షన్ కూడా రావడం లేదని దయచేసి తమకు వెంటనే జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద రూ.20,000 మంజూరు చేయాలని కోరారు. స్పందించిన తహసి ల్దార్ వీలైనంత తొందరగా విచారణ పూర్తి చేసి వెంటనే ఎంఎఫ్‌బిఎస్ క్రింద రూ.20 వేలు మంజూరు చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్ర మంలో ఒంటరి మహిళా సమాఖ్య ప్రతినిధులు, పిలుపు సంస్థ జనార్దన్, డైరెక్టర్ అమరేందర్ రెడ్డి, సిబ్బంది లక్ష్మి, ఫాతిమా, స్వప్న, కృష్ణ, రైతు స్వరాజ్య వేదిక సిబ్బంది కొండల్ రెడ్డి, నాగార్జున పాల్గొన్నారు.

# నిరుపయోగంగా ఆర్టిసి బస్టాండ్



ప్రజాపక్షం/ మానవపాడు : జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం మానవపాడు మండలం. ఈ మండల కేంద్రంలో ప్రభుత్వ ఆర్టీసి బస్టాండ్ 2006 లో నిర్మాణం చేపట్టారు. అది కాస్త పాతబడటంతో 2009 లో మళ్లీ న్యూ బస్టాండ్ లక్షల రూపాయలతో ఖర్చు చేసి నిర్మించిన ఆర్టీసి బస్టాండ్ లోపల వెటింగ్ హాల్ లో కనీసం ప్రయాణికులు గాని ఆర్టీసి ఉద్యోగులు కార్మికులు కూర్చోడానికి కుర్చీలు బెంచీలు త్రాగడానికి నీలు లేని పరిస్థితిలో ఉన్న పట్టించుకొని ఆర్టీసి సిబ్బంది. అత్యవసర పరిస్థితుల్లో అటు ప్రయాణికులకు ఇటు ఆర్టీసి మహిళా కండక్ట ర్లకు ఉద్యోగులకు ఇందులో పని చేసే కార్మికులకు టాయిలెట్ బాత్రుము సౌకర్యాలు లేక నానా తిప్పలు పడుతున్నారు. ప్రయాణికుల సౌకర్యం కోసం ఫ్లాట్ ఫాంలు, సిబ్బంది ఉండడానికి రెండు గదులు, మరు గుదొడ్లు, ప్రయాణికులు కూర్చునేందుకు బెంచీలతో పాటు అన్ని వసతులు త్వరలో ఏర్పాటు చెయ్యాలని స్థానిక గ్రామ ప్రజలు సామాజిక కార్యకర్తలు ఆయా గ్రామాల ప్రయాణికులు జిల్లా బస్సుడిపో మేనేజర్ డీఎం ని జిల్లా కలెక్టర్ వేడుకుంటున్నారు. మరో విశేష అంశం ఏమిటంటే గత 15 రోజుల కిందట బస్టాండ్ ఆవరణంలో మండల గ్రామ ప్రభుత్వ అధికారులు చలి వేంద్రాని జిల్లా అడిషనల్ కలెక్టర్ నరసింగ రావు చేతుల మీదుగా రిబ్బన్ కటింగ్ తో ప్రారంభించం జరిగింది. గురువారం రాత్రి కురిసిన వర్షానికి చలి వేంద్రం పక్కనా బస్టాండ్ ఆవరణ లోతట్టు భాగాన వర్షపు నీరు నిలువ ఉండటంతో పూర్తిగా బురదమ యము కావడంతో దీమలు ఈగలు వీపరీతమైన దుర్వాసన వస్తుండటంతో చలి వేంద్రంలో నీలు త్రాగ దానికి వచ్చే ప్రజలు ప్రశాంతంగా పరిశుభ్రమైన స్వచ్ఛమైన నీరు త్రాగలేక పోతున్నారు. ఇప్పటికైనా మండల ఎంపిడీఓ గ్రామ పంచాయతీ కార్యదర్శి తగు చర్యలు తీసుకోని ట్రాక్టర్ల ద్వార ఐదు ఆరు ట్రిప్పుసల మొర్రం మట్టితో బురదను పూడ్చగలరని వేడుకొంటున్నా స్థానిక వివిధ గ్రామల ప్రజలు, సమా చార హక్కు చట్టం 2005 సామాజిక కార్యకర్త శాంతకుమార్ కె. వెంకటేషన్ పాల్గొన్నారు.



# దైవ చింతనతోనే ప్రశాంతత

ప్రజాపక్షం/దేవరకొండ: మైసమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మండలి చైర్మన్ గుత్తా, ఎమ్మెల్యే బాలు నాయక్ దేవరకొండ పట్టణంలోని శ్రీ మద్దేలమ్మ ఆలయంలో నిర్వ హించిన శ్రీ శ్రీ మైసమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్ర మంలో శుక్రవారం శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ గారితో కలిసి పాల్గొని అమ్మవారిని దర్శించుకోని వేద పండితుల మంత్రోచ్చారణ నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దైవ చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని ప్రతి ఒక్కరూ భగవంతుని పట్ల భక్తి భావంతో మెలగాలని అన్నా రు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్లు,మార్కెట్ కమిటీ చైర్మన్లు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ కో ఆప్షన్ సభ్యులు,ప్రజా ప్రతినిధులు,పట్టణ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# ప్రజల పక్షాన కాంగ్రెస్ ప్రభుత్వం



ప్రజాపక్షం/ నాంపల్లి: తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం నిరం తరం పేద, బడుగు, బలహీన వర్గా ప్రజల పక్షాన ఉంటుందని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. శుక్ర వారం మండల కేంద్రంలోని మార్కెట్ యార్డ్లో ప్రాథమిక వ్యవ సాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొను గోలు కేంద్రాన్ని, అంగడి బజార్లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన సన్నబియ్యం పలువురి లబ్ధిదా రులకు అందజేశారు. అనంతరం మండలంలో పలు గ్రామాల్లో నూతనంగా ఆడబిడ్డల పెళ్లి చేసిన పలువురు తల్లిదండ్రులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు కత్తి రవీందర్ రెడ్డి, జిల్లా నాయకులు రెడ్ల రఘు పతి రెడ్డి, పూల వెంకటయ్య, నాయకులు పెద్దిరెడ్డి రాజు, పొనగంటి వెంకన్న గౌడ్, జగన్మోహన్ రెడ్డి మాజీ సర్పంచులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మిక సంఘం మండల నూతన కమిటీ ఎన్నిక

ప్రజాపక్షం/చండూరు: భవన నిర్మాణ కార్మిక సంఘం చండూరు మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల గౌరవ అధ్యక్షుడుగా ఆలేటి జగన్ , అధ్యక్షుడుగా భూతరాజు శ్రీను, ప్రధాన కార్యదర్శిగా చంద మధు , ఉపాధ్యక్షులుగా ఎలువర్తి లింగయ్య, పనస రామాంజనేయులు , సహాయ కార్యదర్శులుగా గడ్డం యాదయ్య , పర్వనబోయిన శివ, కోశాధికారిగా బల్నిల సైదులు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మిక సంఘం మండల నూతన అధ్యక్షకార్యదర్శులుగా ఎన్నికైన భూత రాజు శ్రీను, చంద మధులు మాట్లాడుతూ చండూరు మండలంలో భవన నిర్మాణ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు.

# మార్కెట్ కమిటీ చైర్మన్ పుట్టినరోజు



ప్రజాపక్షం/ హాలియా: హాలియా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. శుక్రవారం మార్కెట్ కమిటీ చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి పుట్టినరోజును పురస్కరించుకొని మార్కెట్ కార్యాలయంలో ఆయన మిత్రులు, వ్యాపారులు, పార్టీ నాయకులు కలిసి వేడుకలు నిర్వహించారు. హాలియా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు వెంపటి శ్రీనివాస్, బచ్చు వెంకన్న, శోభన్ బాబు, వేణు ఈ వేడుకల్లో పాల్గొన్నారు.

# సన్నబియ్యం పంపిణీ చరిత్రాత్మక నిర్ణయం



## ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



**ప్రజాపక్షం/బొమ్మలరామారం :** దేశంలో ఎక్కడా లేని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ప్రవేశపెట్టిన సన్న బియ్యం పంపిణీ పథకం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయం అని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. శుక్రవారం బొమ్మలరామారం మండల కేంద్రంలో ప్రభుత్వ చౌక ధరల దుకాణం ద్వారా లబ్ధిదారులకు పంపిణీ చేసే సన్న బియ్యాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మదర్ డైరీ చైర్మన్ మధుసూదన్ రెడ్డి, తాసిల్దార్ శ్రీనివాసరావు, భువనగిరి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బైసు రాజేష్, మాజీ సర్పంచ్ రాంపల్లి మహేష్ గౌడ్, మాజీ ఎంపిటిసి సభ్యులు మైలారం ఈదమ్మ యాదయ్య, దేవస్థాన కమిటీ చైర్మన్ పండుగ రాజు, బొమ్మలరామారం రేషన్ షాప్ డీలర్ బేతాళ సంధ్యా శ్రీనివాస్, పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/చింతపల్లి :** పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని దేవరకొండ ఎంఎల్ఏ నేనావత్ బాలునాయక్ అన్నారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం శుక్రవారం మండల కేంద్రం లో జరిగింది. ఈ సందర్భంగా బాలునాయక్ ప్రజలకు సన్నబియ్యం పంపిణీ చేసి మాట్లాడారు. అర్హులైన పేద కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులు మంజూరు ప్రక్రియను వేగవంతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవరెడ్డి, ఆ పార్టీ మండల అధ్యక్షుడు నాగభూషన్, పవన్, ముచ్చర్ల గిరి, వెంకటయ్యగౌడ్ పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/నందికొండ:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన రేషన్ షాపులలో సన్నబియ్యం పథకం నందికొండ మునిసిపాలిటీలోని సంఘ మిత్రలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మాజీ జడ్పిటిసి కర్నాటి లింగారెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జంగయ్య, సంఘ మిత్ర ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వెంకటయ్య, యువజన నాయకులు పగడాల నాగరాజు, మాజీ కౌన్సిలర్ మంగతా నాయక్, చిన్ని,బాలాజీ, జనార్ధన్యో,హోను మద్దాల భాను, పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/ వేములపల్లి :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని మండలంలో పలు గ్రామాలలో తాసిల్దార్ పుష్పలత మండల పార్టీ అధ్యక్షుడు మాలి కాంత రెడ్డి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు కాంతారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీలలో భాగంగా ఇప్పటికే పలు హామీలను నెరవేర్చిందన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పుట్టల కృపయ్య, ఎస్సి సెల్ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్, మాజీ సర్పంచ్ నాగవల్లి మధు జడ రాములు రావు ఎల్లారెడ్డి పెద్ద వెంకన్న అశోక్ పూల పెద్ద సైదులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/డిండి :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న సన్న బియ్యం కార్యక్రమంను దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ ఆదేశాల మేరకు శుక్రవారం మండలంలోని గోనబోయినపల్లి,దేవత్ పల్లి తండా గ్రామ పంచాయతీ లలో సన్నబియ్యం పంపిణి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ అధ్యక్షులు బద్దెల శ్రీనివాస్,యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జర్పుల లక్ష్మి హాజరై లబ్ధి దారులకు సన్నబియం అందించారు.

**ప్రజాపక్షం/భువనగిరిరూరల్ :** కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన హామీలో భాగంగా భువనగిరి మండలంలోని మన్నేవారు పంపు గ్రామంలో రేషన్ కార్డు లబ్ధిదారులకు ప్రభుత్వం ఉచితంగా అందజేసిన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు తంగళ్ళపల్లి రవి కుమార్, కాంగ్రెస్ పార్టీ భువనగిరి మండల అధ్యక్షుడు ఎలిమినేటి కృష్ణారెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గుండ్ల నర్సిరెడ్డి, మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు రంగదేవి రవి, మాజి ఉప సర్పంచ్ ఎంపల్ల భానుచందర్ రెడ్డి, నాయకులు బోయినీ బుచ్చాలు, బోయినీ మధు, మల్లెబోయిన కనకరాజు, ఆరే సాయికిరణ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.





## ఆధునిక హంగులతో పోలీస్ స్టేషన్ నిర్మాణం

### ధరూర్ పోలీస్ స్టేషన్ నూతన భవనానికి డిజిపి భూమిపూజ

**ప్రజాపక్షం/ జోగులాంబ గద్వాల ప్రతినిధి:** అత్యాధునిక హంగులతో ధరూర్ మండల పోలీస్ స్టేషన్ భవనాన్ని నిర్మించి, ప్రజా సేవల నిమిత్తం అందుబాటులోకి తీసుకురానున్నామని డిజిపి జితేందర్ తెలిపారు. ధరూర్ పోలీస్ స్టేషన్ నూతన భవన నిర్మాణానికి పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ గురునాథ్ రెడ్డి, గద్వాల ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి, పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ ఎం. రమేష్, మల్టీ జోన్ 2 ఐజిపి వి. సత్యనారాయణ, జోగులాంబ జోన్7 , డి. ఐ.జి.ఎల్. ఎస్. చౌహాన్, జిల్లా ఎస్పీ టీ. శ్రీనివాస్ రావు, పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఈఈ వై.బి. శ్రీనివాస రావు తో కలిసి భూమి పూజ నిర్వహించి శంకుస్థాపన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అదే విధంగా పెరుగుతున్న జనాభాను దృష్టిలో ఉంచుకొని గద్వాల్ టౌన్ లో మరో పోలీస్ స్టేషన్ ఏర్పాటు, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్, కేటి దొడ్డి పోలీస్ స్టేషన్ నిర్మాణం , సర్కిల్ కార్యాలయాన్ని అప్ గ్రేడ్ చేయాలని ఎమ్మెల్యే డీజీపీకి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో డి.ఎస్పీ , వై. మొగిలయ్య, మార్కెట్ యార్డ్ చైర్మన్ హనుమంతు, గద్వాల్ సిఐ టంగుటూరి శ్రీను, ధరూర్ ఎస్సై శ్రీహరి,హౌసింగ్ కార్పొరేషన్ ఏ. ఈ అనీల్ శస్త్రి, ఆయా పోలీస్ స్టేషన్ లు ఎస్సైలు పాల్గొన్నారు.



## జోగులాంబ ఆలయ అభివృద్ధికి సమగ్ర ప్రణాళికను రూపొందించి అమలు చేయాలి

### అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశం

**ప్రజాపక్షం/ జోగులాంబ గద్వాల ప్రతినిధి:** జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి దేవస్థానాన్ని భక్తులకు సౌకర్యవంతంగా, పర్యాటక అభివృద్ధికి అనుకూలంగా తీర్చిదిదేందుకు సమగ్ర ప్రణాళికను రూపొందించి అమలు చేయాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం అలంపూర్ లోని జోగులాంబ దేవస్థానం అభివృద్ధి కోసం కమిటీ సభ్యులతో కలిసి ఆయన అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా అలంపూర్ పరిధిలోని పలు ముఖ్య ప్రాంతాలను సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి దేవస్థానాన్ని భక్తులకు అధునిక సౌకర్యాలతో పాటు, పర్యాటకంగా అభివృద్ధి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి దేవస్థానానికి దిశానిర్దేశకంగా ఏర్పాటు చేసిన బోర్డులను ఇటిక్యాల క్రాస్ రోడ్, మనోపాడ్, అలంపూర్, క్రాస్ రోడ్, అలంపూర్ ఫ్లైఓవర్ వద్ద పరిశీలించారు. ఈ బోర్డులను మరింత ఆకర్షణీయంగా, సృజనాత్మకంగా పునఃరూపకల్పన చేయాలన్నారు. హైదరాబాద్ నుంచి ఎర్రవల్లి , ఎర్రవల్లి నుంచి అలంపూర్ జాతీయ రహదారి మార్గంలో కీలక ప్రదేశాల్లో దిశానిర్దేశక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. ఈ ప్రదేశాల్లో ఆకర్షణీయంగా ల్యాండ్ స్కేపింగ్ చేయడంతో పాటు, దేవస్థానం చరిత్రను ప్రతిబింబించే విధంగా ఉండాలని, స్పష్టమైన పెద్ద అక్షరాలతో సమాచార బోర్డులు ఏర్పాటు చేయాలని అన్నారు. రహదారి మార్గాన్ని భక్తులకు ప్రత్యేక అనుభూతిని కలిగించేలా తీర్చిదిద్దాలన్నారు. అలంపూర్ క్రాస్ రోడ్ వద్ద అండర్ పాస్ ఫ్లైఓవర్ ను పరిశీలించి, ఆలయ సంస్కృతి, చరిత్రను ప్రతిబింబించే చిత్రలేఖనాలు, పెయింటింగ్ పనులు చేపట్టాలని సూచించారు. భక్తుల సౌకర్యార్థం పార్కింగ్ ఇతర సదుపాయాలు కల్పించేందుకు అక్కడే ఉన్న 20 ఎకరాల ప్రభుత్వ సీలింగ్ భూమిని పరిశీలించారు. రహదారి పక్కన అవెన్యూ ప్లాంటెషన్ చేపట్టాలని ఆర్ అండ్ బి శాఖను ఆదేశించారు. భవిష్యత్తులో ఈ స్థలాన్ని పర్యాటక సమాచారం కేంద్రంగా అభివృద్ధి పరిచేందుకు ప్లాంటేషన్, పారిశుధ్ధ్య, పబ్లిక్ టాయిలెట్లు వంటి సౌకర్యాలతో అభివృద్ధి చేయాలని సూచించారు. అలంపూర్ రైల్వే గేట్ వద్ద నిర్మాణంలో ఉన్న ఆయన ఆర్చ్‌ను పరిశీలించి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఆలయానికి వచ్చే భ్తుల సౌకర్యార్థం పార్కింగ్ ఏర్పాట్లకు అనుకూలంగా ఉండే స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయణ, నర్సింగ రావు, ఆర్డీవో శ్రీనివాస రావు, దేవాలయ చైర్మన్ నాగేశ్వర్, దేవదాయ శాఖ రీజినల్ జాయింట్ కమిషనర్ కామకృష్ణ రావు, ఆర్కిటెక్ట్లు సూర్య నారాయణ మూర్తి, శ్రీ లేఖ, కేంద్ర పురావస్తు శాఖ అధికారి రోహిణి పాండే, ఏడీ ఆర్కియాలజీ నాగలక్ష్మి, ఈ.ఓ పురేందర్, డిసిఓ నాగేంద్రం, తహసీల్దార్లు ప్రభాకర్, మంజూల, మున్సిపల్ కమిషనర్ చంద్ర శేఖర్ రావు, ఇరిగేషన్ ఈ ఈ శ్రీనివాస రావు, ఆర్ అండ్ బి ఈ.ఈ. కిరణ్ తదితరులు పాల్గొన్నారు.





## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**ప్రజాపక్షం/చండూరు:** ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మునుగోడు ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన మండలంలోని బంగారిగడ్డ గ్రామంలో ఏర్పాటు చేసిన దొడ్డు రకం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ రైతులు ధళారుల చేతిలో మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో అమ్ముకొని ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర పొందాలని సూచించారు. ఏ గ్రేడ్ నాణ్యమైన వరిధాన్యంకు 2320 రూపాయలు ,సాదారణ వరిధాన్యంకు 2300 రూపాయల మద్దతు ధర లభిస్తుందని అన్నారు. రైతులు పండించిన ప్రతిగింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి, తహసీల్ధార్ దశరథ, ఎంపిడిఓ యాదగిరి , రామకృష్ణ , మండ కాంగ్రేస్ అధ్యక్షుడు కొరిమి ఓంకారం , మాజీ ఎంపిటిసి పల్లె వెంకన్న , ఇరిగి రాజు, కోడి గిరిబాబు, భూతరాజు ఆంజనేయులు , బోయపల్లి సైదులు గండూరి జనార్ధన్ నర్సింహ్మ తదితరులు పాల్గొన్నారు.

## నిడమనూర్ ఎస్ఐగా సురేష్

**ప్రజాపక్షం /నిడమనూరు:** నిడమనూర్ ఎస్ఐగా ఉప్పు సురేష్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు, నిడమనూరు లో పనిచేస్తున్న ఎస్ఐ గోపాల్ రావు జిల్లా ఎస్పీ కార్యాలయానికి బదిలీపై వెళ్లడంతో నకిరేకల్ లో బాధ్యతలు నిర్వర్తిస్తున్న ఎస్ఐ సురేష్ నిడమనూరు బదిలీపై వచ్చారు.



# మతసామరస్యానికి ప్రతీక ఈద్ మిలాప్



**-మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్**

**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** మతసామరస్యానికి ప్రతీక ఈద్ మిలాప్ అని మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ తెలిపారు. శుక్రవారం ఖమ్మం నగరంలోని ఉర్దూఘర్ షాదీఖానాలో ఖమ్మం ముస్లిం మైనార్టీ సంఘాల ఆధ్వర్యంలో ఈద్ మిలాప్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అజయ్‌కుమార్ మాట్లాడుతూ అన్ని మతాలకు చెందిన వ్యక్తుల మధ్య సోదరభావం కలిగి ఉండాలని తెలిపారు. మతాలు, కులాలు వేరైనా తమంతా ఒక్కటే నన్న భావన ఉండాలన్నారు. ఖురాన్ చెప్పిన విధంగా ప్రతి ఒక్క ముస్లిం మసులుకోవాలని తెలిపారు. ఖమ్మం నగరం మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందన్నారు. ఇక్కడ ఉన్న అన్ని వర్గాలు, మతాల వారు అన్న దమ్ముల వలే కలిసి ఉంటారని తెలిపారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ముస్లింల అభివృద్ధికి తన వంతు కృషి చేసినట్లు తెలిపారు. ప్రజలంతా సుఖ సంతోషాలతో ఆనందంగా పండుగలు జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. రంజాన్ పండుగ ముస్లింలకు ఎంతో ప్రీతి పాత్రమైందన్నారు. రంజాన్ పండుగ తర్వాత నిర్వహించే ఈద్ మిలాప్‌కు తనను ఆహ్వానించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామ నవమి సందర్భంగా 197 ప్రత్యేక బస్సులు

**-ఖమ్మం రీజినల్ మేనేజర్ సరిరామ్**



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** శ్రీరామ నవమి సందర్భంగా శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవాన్ని పురస్కరించుకుని భద్రాచలంకు ఉమ్మడి ఖమ్మం రీజియన్ నుంచి 197 ప్రత్యేక బస్సులను నడపనున్నట్లు ఖమ్మం రీజినల్ మేనేజర్ ఎ. సరిరామ్ శుక్రవారం తెలిపారు. గతేడాది అనుభవాలను దృష్టిలో ఉంచుకుని, మహాలక్ష్మి పథకం నేపథ్యంలో అధిక సంఖ్యలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉందన్నారు. భక్తులకు ఎటువంటి రవాణా సమస్యలు రాకుండా ఉండటానికి తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు, సిబ్బందికి దిశా నిర్దేశం చేయడం జరిగిందన్నారు. భద్రాచలం నుండి పర్ణశాలకు 30 బస్సులను నడపనున్నట్లు ఆయన తెలిపారు. భద్రాచలం నుండి హైదరాబాద్, భద్రాచలం నుండి ఖమ్మంకు రోజు వారిగా తిరిగే సర్వీసులతో పాటు అదనంగా 70 బస్సులు నడపనున్నట్లు ఆయన తెలిపారు. ఖమ్మం నుండి భద్రాచలంకు రోజు వారీగా తిరిగే 100 సర్వీసులు కాకుండా ఈనెల ఆరున అదనంగా 35 సర్వీసులు భద్రాచలంకు నడుపుతున్నట్లు తెలిపారు. ఖమ్మం నుండి హైద్రాబాద్‌కు ప్రతి 10 నిమిషాలకు బస్సులు నడుపుతున్నట్లు తెలిపారు. ప్రయాణికులకు రిజర్వేషన్ సౌకర్యం కూడా కల్పించినట్లు తెలిపారు. సాధారణ ప్రయాణికుల కోసం కూడా హైదరాబాద్ నుంచి భద్రాచలంకు ప్రత్యేక బస్సులు నడపనున్నట్లు తెలిపారు. భద్రాచలం నుంచి కొత్తగూడెంకు నిత్యం తిరిగే సర్వీసులతో పాటు అదనంగా 10 బస్సులను నడపనున్నట్లు ఆయన తెలిపారు. కొత్తగూడెం రైల్వే స్టేషన్ నుంచి భద్రాచలంకు ప్రయాణికల రద్దీకి అనుగుణంగా బస్సులు నడపనున్నట్లు తెలిపారు. భద్రాచలం నుంచి మణుగూరుకు రోజు వారీగా తిరిగే ఎనిమిది బస్సులతో పాటు అదనంగా 10 బస్సులు, సత్తుపల్లి నుంచి 20 బస్సులు, మధిర నుండి 17 బస్సులు మొత్తం 37 బస్సులు ప్రయాణికుల రద్దీని బట్టి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రాంతాల్లో నడపబడతాయన్నారు. ఇల్లందు నుండి భద్రాచలంకు ఐదు బస్సులు, భద్రాచలం నుండి హన్మకొండకు, కరీంనగర్‌కు ప్రయాణీకుల రద్దీని బట్టి ప్రత్యేక బస్సులు నడపనున్నట్లు ఆర్ఎం తెలిపారు. భద్రాచలం నుంచి విజయవాడ, రాజమండ్రి, గుంటూరు, ఏలూరు, కాకినాడ, అమలాపురం వైపు వెళ్లే బస్సులు జూనియర్ కళాశాల మైదానం నుంచి బయలుదేరుతాయని ఆర్ఎం తెలిపారు. భక్తుల సౌకర్యార్థం జూనియర్ కళాశాల మైదానం నుంచి గుడికి రెండు బస్సులు నడపబడతాయని తెలిపారు. భద్రాచలం నుంచి పర్ణశాలకు చార్జీ రూ. 65, రాజమండ్రికి రూ. 250, విజయవాడకు రూ. 260, ఖమ్మంకు రూ. 160, కొత్తగూడెంకు రూ. 60, పాల్వంచకు రూ. 50, ఇల్లందుకు రూ. 120, మధిరకు రూ. 170, మణుగూరుకు రూ. 60, సత్తుపల్లి రూ. 150, భద్రాచలం నుంచి హైద్రాబాద్‌కు రూ. 450 ఛార్జీ ఉంటుందన్నారు. కళ్యాణాన్ని వీక్షించే భక్తులు ఆర్టీసి బస్సుల్లో ప్రయాణించి సురక్షితంగా, క్షేమంగా, సులభంగా చేరుకోవాలని తెలిపారు. మరిన్ని వివరాలకు భద్రాచలం సెల్ నెం. 9959225987, ఖమ్మం నూతన బస్టాండ్ 9959225979, మణుగూరు 8985361796, కొత్తగూడెం 9959225982 నెంబర్లను సంప్రదించాలని ఆర్ఎం తెలిపారు.

# దాతల కోసం రామయ్య ఎదురుచూపు



**-ధూప దీప నైవేద్యాలు, కైంకర్యాలకు దాతలు ముందుకు రావాలంటున్న అర్చకులు తుకారం**

**ప్రజాపక్షం/సత్తుపల్లి:** రాముడు నడయాడిన గడ్డమీద రామయ్యకు కష్టాలు ఎదురవుతున్నాయి. రామ రాజ్యంలో ప్రజలను సుభిక్షంగా ఉంచి, అందరి కడుపులో నింపిన రామయ్యకు నేడు కష్టం వచ్చింది. ధూప దీప నైవేద్యాలు కైంకర్యాలు నిర్వహించడానికి ఆర్థిక పరిస్థితి సరిపోక అరకొరగా కడుపు నింపుతున్నారు అర్చకులు తుకారం. వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని గంగారం గ్రామంలో గల అయోధ్య నగర్ కాలనీలో కొలువైన శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయానికి( శ్రీరామ హృదయ మందిరం) లో తమ శక్తి మేరకు ఆలయ నిర్మాణం చేయాలనుకుని దాతల కోసం ఎదురు చూసి, దాతలను సంప్రదించారు. కొందరు ఇదిగో అన్నారు, మరి కొందరు పంపుతామన్నారు, ఇంకొందరు రాజకీయంగా ముడిపెట్టి ఆలయ నిర్మాణానికి అడ్డు వచ్చారు. చివరికి ఆ గ్రామ సర్పంచ్ స్థలం ఇచ్చి పెద్ద మనస్సు చాటుకోవడమే కాకుండా, ఆలయ నిర్మాణానికి తన వంతు ఉడుతా భక్తి సాయం అందించారు. ఆనాటి ఎమ్మెల్యే టిటిడి నుండి



రూ.8 లక్షలు మంజూరు చేయించారు. కానీ రాజకీయ ముఖచిత్రం మారడంతో మంజూరైన డబ్బులు చేతికి అందలేదు. రోజు ధూప దీప నైవేద్యాలకు ఓ భక్తుడు నెలకి రూ.1,100 అందిస్తున్నారు. ఎండోమెంట్ వారిని సంప్రదించగా గుడి చుట్టూ ఫ్లోరింగ్ లాగి టైల్స్ వేస్తేనే నిధులు వస్తాయని చెప్పారు. తినడానికి మెతుకులు లేవు మీసాలకు సంపంగి నూనె అన్నట్లు, ధూప దీప నైవేద్యాలకే కానికష్టంగా ఉన్నచోట, టైల్స్ ఎక్కడి నుంచి తేవాలని తలలు పట్టుకుంటున్నారు ఆ దళిత కాలనీలోనే కొందరు హిందువులు. తమకు దాతల సహాయం కావాలని రామ మందిరాన్ని మరింత గొప్పగా అలంకరించి అయ్యాకు సేవలు చేసుకుంటామంటున్నారు ఆలయ అర్చకులు తుకారం. కాలనీలోని హిందూ బంధువులు సైతం తమరామయ్యకు అందరూ అండగా, తోడుగా నిలవాలని తలా కొంచెం సహాయం చేస్తే ఆలయ నిర్మాణాన్ని మరింత సుందరంగా ఏర్పాటు చేసుకొని రామయ్యకు నిత్యం పూజలు చేసుకుంటామని దయచేసి దాతలు సహకరించాలని వేడుకుంటున్నారు.

## రాజీవ్ యువ వికాసానికి దరఖాస్తులు

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకానికి యువతీ, యువకులు దరఖాస్తులు చేసుకోవాలని మున్సిపల్ కమీషనర్ యూసుఫ్ అన్నారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో హెల్ప్‌డెస్క్ ప్రారంభించి దరఖాస్తులను స్వీకరించి ఆయన మాట్లాడారు. రాజీవ్ యువ వికాసం 2025 సంవత్సరానికి గాను ఏడాదికి రూ.1.50లక్షల ఆదాయం ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఈబీసీ, ఈడబ్లుఎస్ కేటగిరిలకు చెందిన వారు ఈనెల 14 లోపు దరఖాస్తులు సమర్పించాలన్నారు. రేషన్ కార్డు ఉన్న వారు ఆదా యం సర్టిఫికెట్ సమర్పించాల్సిన అవసరం లేదని, రేషన్‌కార్డు లేని వా రు ఆదాయం సర్టిఫికెట్ సమర్పించాలన్నారు. దరఖాస్తుదారులు వ్యవసాయేతర పథకాలకు 21సంవత్సరాల నుంచి 55 సంవత్సరాలలోపు వయస్సు ఉండాలని, వ్యవసాయానికి సంబంధించిన పథకానికి 21 సంవత్సరాల నుంచి 60 సంవత్సరాల వయస్సు ఉండాలన్నారు. రూ. 50వేల లోపు రుణానికి వంద శాతం రాయితీ, రూ.1లక్షలోపు రుణానికి 90శాతం రాయితీ పది శాతం బ్యాంకు రుణం, రూ.1లక్ష నుంచి రూ.2లక్షల లోపు రుణానికి 80శాతం రాయితీ 20శాతం బ్యాంక్ రు ణం, అదేవిధంగా రూ.2లక్షల నుంచి రూ.4లక్షల రుణానికి 70శాతం రాయితీ 30శాతం రుణం బ్యాంక్ ద్వారా అందించడం జరుగుతుందన్నారు. ఆసక్తిగల యువతీ, యువకులు 14లోపు ఆన్‌లైన్ ద్వారా కాని, ఎంపీడీవో కార్యాలయంలో గాని దరఖాస్తు చేసుకోవాలన్నారు.

## హామీలను విస్మరించిన కాంగ్రెస్

**బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు విజయ్ కుమార్**

ప్రజాపక్షం/ జోగులాంబ గద్వాల ప్రతినిధి : ఎన్నికల ముందు అమలు కాని హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చాక ప్రజలను గాలికి వదిలేసిందని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కురువ విజయ్ కుమార్ విమర్శించారు. శుక్రవారం ఆయన జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ జిల్లాలోని 13 మండలాలలో కేవలం 1534 ఇందరిమ్మ ఇళ్ళను మత్రమే మంజూరు చేసిందని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కురువ విజయ కుమార్ ఆరోపించారు. ఆ ఇళ్లను కూడా పార్టీ కార్యకర్తలకే మంజూరు చేశారన్నారు. 70 వేలకు పైగా దరఖాస్తులు రాగా కేవలం మొక్కుబడిగా పథకాలను అమలు చేస్తున్నారన్నారు. గద్వాల ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి అభివృద్ధి పేరుతో కాంగ్రెస్ లోకి వెళ్లారని నియోజకవర్గంలో ఆయన ఏ అభివృద్ధి చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పట్ల ప్రజల్లో వ్యతిరేకత పెరుగుతుందని, రానున్న రోజులలో బి.ఆర్.సర్ అధికారంలోకి రావడం ఖాయమన్నారు.

## అంగరంగ వైభవంగా కల్యాణోత్సవం

**ప్రజాపక్షం/ ఎర్రుపాలెం :** విశ్వావసు నామ వసంత నవరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని జమలాపురం వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవాన్ని వకులమాతా కళ్యాణ మండపంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. వేద మంత్రోచ్చరణల నడుమ అమ్మవారి పాణిగ్రహ మహోత్సవాన్ని ఆలయ ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాసశర్మ నిర్వహించారు. ఆలయ ప్రాంగణాన్ని ఈ సందర్భంగా అలంకరించారు. వేలాది గోవింద నామ స్మరణతో జమలాపురం వెంకటేశ్వర స్వామి దేవస్థానం మారుమ్రోగింది. ఆధ్యాత్మిక భావనతో కొత్త శోభను సంతరించుకుంది. శాస్త్రోక్తంగా కళ్యాణ తంతును నిర్వహించారు. గ్రామ పంచాయతీ తరుపున పట్టు వస్త్రాలను, ముత్యాల తలంబ్రాలను ప్రత్యేకాధికారి సుజాత, కార్యదర్శి గరికపాటి కుమార్ సమర్పించారు. ఈవో కొత్తూరు జగన్‌మోహన్‌రావు దంపతులు భద్రాచలం శ్రీ సీతారామ చంద్ర స్వామి ఆలయం నుంచి వచ్చిన ముత్యాల తలంబ్రాలను అందజేశారు. మాజీ సర్పంచ్ ఎం. స్వప్న, శ్రీనివాసరావు, మాజీ ఉప సర్పంచ్ మాలిక, సొసైటీ అధ్యక్షులు శ్రీనివాసరావు వివాహ వేడుక కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎర్రుపాలెం, మధిర, తిరువూరు, విజయవాడ, నూజీవీడు ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలి వచ్చారు. తల్లాడ మండలం కుర్నవల్లి గ్రామానికి చెందిన శీలం వెంకట్రామిరెడ్డి అన్నవితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంత్రం తెప్పోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వకుల మాత కళ్యాణ మండప నిర్మాణ దాత కోటేశ్వరరావు నిర్మల దంపతులు, నూజీవీడు మాజీ ఎంఎల్‌ఏ చిన్నం రామకోటయ్య, మధిర ఏఎంసి ఛైర్మన్ బండారు నర్సింహారావు, గరుడాలయ నిర్మాణ దాత శ్రీనివాసరావు, అర్చకులు, దేవస్థాన సిబ్బంది, సత్యసాయి సమితి సభ్యులు పాల్గొన్నారు.

## అత్యాధునిక వసతులతో ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణం

**ప్రజాపక్షం/ఖమ్మం :** అత్యాధునీక వసతులతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణానికి పటిష్ట చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. విద్య ప్రాధాన్యత అంశంగా ప్రభుత్వ లక్ష్యం మేరకు విద్యార్థులకు ప్రపంచంతో పోటీ పడేవిధంగా పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వైరా అసెంబ్లీ నియోజక వర్గంలో మొదటి విడతలో సమీకృత రెసిడెన్షియల్ పాఠశాల సముదాయం నిర్మించాలని ప్రభుత్వ నిర్ణయంలో భాగంగా శుక్రవారం వైరాలో పాఠశాలకు అనువైన స్థలాన్ని అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. కెవిసిఎం కళాశాల, తెలంగాణ గురుకుల పాఠశాలను కలెక్టర్ పరిశీలించారు. విశాలమైన భవనాలు, ఆట స్థలం సరిపడ స్థలం కోసం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల ఏర్పాటు ద్వారా వేలకు పైగా విద్యార్థులు విద్యను అభ్యసిస్తారని దానికి అనుగుణంగా అనువైన స్థలాన్ని సిద్ధం చేయాలన్నారు. పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు మంచి వాతావరణం కల్పించడం ముఖ్యమన్నారు. ఎస్సి, ఎస్టి, బిసి, మైనార్టీ అన్ని వర్గాల వారికి రెసిడెన్షియల్ సౌకర్యాలు ఒకేచోట కల్పిస్తూ నాణ్యమైన విద్యను అందించేందుకు అన్ని మౌలిక వసతులతో సౌకర్యవంతమైన భవనాలు నిర్మించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. విద్యతో పాటు క్రీడలను ప్రోత్సహించేలా విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలను కల్పించడం జరుగుతుందన్నారు. విశాలమైన మైదానాలు, కోర్టుల ఏర్పాటుకు అనువైన స్థలాన్ని గుర్తించి ప్రభుత్వానికి నివేదికలు పంపుతామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఆర్డివో జి. నర్సింహారావు, వైరా తహసీల్దార్ శ్రీనివాసరావు, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ రమాదేవి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.